# CENTRAL BOARD OF SECONDARY EDUCATION

## CLASS X (2024–2025)

## TELUGU TELANGANA (089)

## BLUE PRINT

## TEXT BOOK SINGIDI – 2

సమయం: 3 గంటలు　　　　　　　　　　　　　　　　　　　మార్కులు: 80

| వరుస సంఖ్య | బోధనాంశం | ప్రశ్నల సంఖ్య | మార్కుల విభజన | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|
| 1 | 1. అపరిచిత గద్యాంశం<br>(బహుళైచ్ఛిక ప్రశ్నలు) | 2(ఒకటి రాయాలి) | 5X2=10 | 10 |
| 2 | సృజనాత్మక రచన<br>2. లేఖ<br>3. a. దిన చర్య<br>(లేదా)<br>b. వార్తా రచన | 1<br><br><br>2(ఒకటి రాయాలి) | 1X6=6<br><br><br>1X5=5 | 11 |
| 3 | వ్యాకరణం(బహుళైచ్ఛిక ప్రశ్నలు)<br>4. సంధులు<br>5. ఛందస్సు<br>6. సమాసాలు<br>7. అలంకారాలు | <br>4<br>4<br>4<br>4 | <br>4X1=4<br>4X1=4<br>4X1=4<br>4X1=4 | 16 |
| 4 | పదజాలం(బహుళైచ్ఛిక ప్రశ్నలు)<br>8. పర్యాయ పదాలు<br>9. జాతీయాలు<br>10. సామెతలు | <br>2<br>2<br>2 | <br>2X1=2<br>2X1=2<br>2X1=2 | 6 |
| 5 | 11. ప్రక్రియలు(బహుళైచ్ఛిక ప్రశ్నలు) | 2 | 2X1=2 | 2 |
| 6 | 12. పరిచిత గద్యం/పద్యం(బహుళైచ్ఛిక ప్రశ్నలు) | 2(ఒకటి రాయాలి) | 5X1=5 | 5 |
| 7 | ప్రశ్నలు<br>13. లఘు సమాధాన ప్రశ్నలు(పద్య భాగం)<br>14. లఘు సమాధాన ప్రశ్నలు(గద్య భాగం)<br>15. విపుల సమాధాన ప్రశ్నలు(పద్య భాగం)<br>16. విపుల సమాధాన ప్రశ్నలు(గద్య భాగం)<br>17. విపుల సమాధాన ప్రశ్నలు(ఉపవాచకం) | <br>4(రెండు రాయాలి)<br>4(రెండు రాయాలి)<br>2(ఒకటి రాయాలి)<br>2(ఒకటి రాయాలి)<br>4(రెండు రాయాలి) | <br>2X2=4<br>2X2=4<br>1X4=4<br>1X4=4<br>2X4=8 | 24 |
| 8 | 18. ప్రతిపదార్థాలు | 2(ఒకటి రాయాలి) | 1X6=6 | 6 |

CENTRAL BOARD OF SECONDARY EDUCATION

CLASS X (2024–2025)

TELUGU TELANGANA (CODE – 089)

SAMPLE QUESTION PAPER

TEXT BOOK SINGIDI – 2

సమయం: 3 గంటలు మార్కులు: 80

General Instructions:

1. This Question paper contains 4 sections. A, B, C and D. All Questions are compulsory and to be written in answer sheet only.
2. Section A has 1 Question with internal choice Question. Attempt any one Question.(10 marks)
3. Section B has 2 Questions with internal choice. Attempt all two Questions. (11 marks)
4. Section C has 9 Questions with internal choice. Attempt all 9 Questions. (29 marks)
5. Section D has 6 Questions with internal choice. Attempt all 6 Questions. (30 marks)
6. Read the instruction given in the main question before writing the answer.

సూచనలు :

1. ఈ ప్రశ్నా పత్రం ఎ, బి, సి మరియు డి అనే 4 విభాగాలను కలిగి ఉంది. అన్ని విభాగాల ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
2. 'ఎ' విభాగంలో ఒక ప్రశ్న అంతర్గత ప్రశ్నతో ఉంటుంది. ఒక దానికి జవాబు రాయాలి. (10 marks)
3. 'బి' విభాగం అంతర్గత ఎంపికతో రెండు ప్రశ్నలను కలిగి ఉంటుంది. రెండు ప్రశ్నలకు జవాబులు రాయాలి.(11 marks)
4. 'సి' విభాగంలో అంతర్గత ఎంపికతో తొమ్మిది ప్రశ్నలు ఉంటాయి. మొత్తం తొమ్మిది ప్రశ్నలకూ జవాబులు రాయాలి.(29 marks)
5. 'డి' విభాగంలో అంతర్గత ఎంపికతో ఆరు ప్రశ్నలు ఉంటాయి. ఆరు ప్రశ్నలకూ జవాబులు రాయాలి. (30 marks)
6. జవాబులు రాసే ముందు ప్రధాన ప్రశ్నలో ఇచ్చిన సూచనలను చదవండి.

## Section – A (విభాగం – ఎ)

1. కింది గద్యాంశాన్ని చదివి, కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను ఎంచుకొని రాయండి. 5X2=10

భారతీయ సంగీతంలో దక్షిణాది బాణీ విలక్షణమైంది. దానికి ప్రపంచ సంగీత చరిత్రలో అఖండ పరివ్యాప్తి చేకూర్చిన అవతారమూర్తులైన వాగ్గేయకారులు ముగ్గురు. వారు త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితార్లు. ఈ ముగ్గురినీ సంగీత రత్నత్రయం అని పిలుస్తారు. శాహభూపాలుని ఆస్థాన వాగ్గేయకారుడైన గిరిరాజ కవి మనుమడు త్యాగరాజు. వీరి కుటుంబం ఆంధ్ర ప్రాంతం నుంచి తమిళనాడులోని తంజావూరు జిల్లా తిరువారూరు వెళ్ళి స్థిరపడిందని చరిత్రకారుల కథనం. త్యాగయ్యకు బాల్యంలోనే రామకృష్ణ ఆనందస్వామి అనే సన్యాసి నారదోపాస్తి మంత్రం ఉపదేశించారట. ఆ మంత్రాన్ని తిరువయ్యూరులోని పంచనదీశ్వరుడి ఆలయం వద్ద పునశ్చరణ చేస్తూండగా నారద మహాముని స్వయంగా యతి వేషంలో వచ్చి స్వరార్ణవం, నారదీయం అనే సంగీత గ్రంథాలను త్యాగయ్యకు ఇచ్చి అంతర్ధానమయ్యాడని పౌరాణికులు చెబుతుంటారు. ఆ ఆనందంతో అప్పటికప్పుడు ఆయన పైన భైరవి, కానడ, విజయశ్రీ రాగాలతో కీర్తనలు కూర్చాడట త్యాగయ్య. చెక్కుచెదరని మనోనిశ్చయంతో

ఉంఛ వృత్తితో నిత్యం రామనామ సంకీర్తనా గానంతో జీవితం సాగించాడు. అలా నలభై ఏళ్లు గడిపేసరికి ఆయనకు రామతారక సిద్ధి కలిగి వైణికుడిగా, గాయకుడిగా, పరమ భక్తాగ్రేసరుడైన వాగ్గేయకారుడిగా ఆయన కీర్తి దేశమంతా వ్యాప్తి చెందింది. ఆయన తన జీవితకాలంలో ఇరవైనాలుగు వేల కీర్తనలు రచించాడు. ఇప్పుడు దాదాపు కేవలం ఎనిమిది వందల కీర్తనలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. త్యాగయ్య రచించిన పంచరత్న కీర్తనలు గాయకుల్లో ఉత్సాహ భావోద్రేకాలు వెల్లివిరిసే విధంగా అర్థ గాంభీర్యంతో ఉంటాయి.

**ప్రశ్నలు :**

I. గాయకుల్లో ఉత్సాహ, భావోద్రేకాలు వెల్లివిరిసే విధంగా అర్థ గాంభీర్యంతో ఉండే కీర్తనలు ఏవి?

(A) నవరత్న కీర్తనలు (B) పంచరత్న కీర్తనలు

(C) అష్టరత్న కీర్తనలు (D) పైవేవీకావు

II. నారదముని పైన త్యాగయ్య ఏ రాగాలతో కీర్తనలు కూర్చాడు?

(A) భైరవి (B) కానడ

(C) విజయశ్రీ (D) పైవన్నీ సరైనవే

III. త్యాగయ్యకు బాల్యంలో నారదోపాస్తి మంత్రం ఉపదేశించిన సన్యాసి ఎవరు?

(A) నారద మహర్షి (B) రామకృష్ణ ఆనందస్వామి

(C) ఆనంద రామకృష్ణస్వామి (D) గిరిరాజ కవి

IV. త్యాగయ్య విషయంలో సరియైన ప్రతిపాదన ఏది?

(A) వైణికుడు (B) గాయకుడు

(C) వాగ్గేయకారుడు (D) పైవన్నీ సరైనవే

V. భారతీయ సంగీతంలో విలక్షణమైంది ఏది?

(A) ఉత్తరాది బాణీ (B) దక్షిణాది బాణీ

(C) భారతీయ బాణీ (D) సంగీత బాణీ

**(లేదా)**

కళ్లు తెరవగానే బంగారు పాత్రలో పంచభక్ష్య పరమాన్నాలు కొందరికి, మట్టి మూకుళ్లలో గంజి మరికొందరికి. వద్దని ఆహారాన్ని విసిరికొట్టేవాళ్ళు కొందరైతే, మట్టిలో పడిన మెతుకుల్ని ఏరుకుని ఆకలి తీర్చుకొనేవాళ్లు మరికొందరు. అప్పుడు మొదలవుతుంది దుర్భరమైన ఈ స్థితి నుంచి బయటపడాలన్న బలమైన కోరిక. పట్టుదల, కసి పెరిగి జీవితంలో ఎదగాలన్న కాంక్ష దృఢతరమవుతుంది. విద్యాగంధం ఒక్కటే దీనికి పరిష్కారమన్న ఆలోచన మనిషిని నిలవనీయదు. తిన్నా తినకపోయినా పగలు రాత్రి కష్టపడి విద్యలో ముందుంటారు. అటువంటి వేళ ఆపన్న హస్తాన్ని అందించి నేనున్నానని సాయపడే దాతలు ఎదురైతే ఆ బతుకులకో ఆలంబన దక్కుతుంది. కృషికి తగ్గ ఫలితం లభిస్తుంది. పైకెదిగి శిఖరాగ్రాన చేరుతారు. ప్రమాదాల బారినపడి ప్రాణాలకు హామీ లభించక నిర్జీవంగా ఉండి పరులకోసం తమ అవయవాలను దానమిచ్చే చరితార్థులు కొందరుంటారు. ఇలా ఇతరుల బాగుకోసం చేయినందించే సత్పురుషులే భూమిపై నడయాడే దేవతలు. మనుషులంతా ఒకేలా పుట్టినా వారి మధ్య ఎన్నో అంతరాలు. నిర్లక్ష్యానికి, అవమానాలకి గురవుతున్న సమయంలో దయ, ప్రేమ కురిపించి సాటి మనిషి సంక్షేమం కోసం ఆలోచించేవారే ఉత్తములు. అర్థిస్తే దాతలుగా మారి జాలిని ప్రదర్శించేవారు కొందరుంటారు. పరుల కష్టాలకు చలించి తమంతతాముగా దయావర్షాన్ని కురిపించేవారు ఇంకొందరు. నిస్వార్థమైన వీరి ఆదరణ కొనియాడదగినది. సుఖాల్లో చెంతకు చేరి

మిత్రులమని, బంధువులమని ప్రకటించుకునే ప్రబుద్ధులు కొందరు, పరిస్థితులు తారుమారైతే కనుమరుగవుతారు. కోటి యజ్ఞఫలమైన అనాథ ప్రేత సంస్కారాలకు నడుంకట్టే మానవతా మూర్తులు ఆదరణీయ ఆత్మబంధువులు.

ప్రశ్నలు :

VI. భూమిపై నడయాడే దేవతలు ఎవరు?

(A) సాధువులు (B) ధనవంతులు

(C) సత్పురుషులు (D) నిరుపేదలు

VII. జీవితంలో ఎదగాలన్న కాంక్ష ఎప్పుడు దృఢతరమవుతుంది?

(A) బలమైన కోరిక కలిగినపుడు (B) గట్టి పట్టుదల ఉన్నప్పుడు

(C) కసి పెరిగినప్పుడు (D) పైవన్నీ సరైనవే

VIII. క్రింది వారిలో చరితార్థులు ఎవరు?

(A) తమ సంపాదనను దానం చేసేవారు (B) కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేవారు

(C) తమ అవయవాలను దానమిచ్చేవారు (D) పైవన్నీ సరైనవే

IX. ఎవరి ఆదరణ కొనియాడదగింది?

(A) పరుల కష్టాలకు చలించి దయావర్షాన్ని కురిపించేవారు (B) గూడు లేని నిరుపేదలకు నీడ కల్పించేవారు

(C) పేదవారికిఅన్నసత్రాలు కట్టించేవారు (D) బావులు, చెరువులు తవ్వించి, పుణ్యకార్యాలు చేసేవారు

X. 'రాత్రింబగళ్ళు' పదానికి విగ్రహ వాక్యం?

(A) రాత్రులు, బగళ్ళు (B) రాత్రి అనెడి పగలు

(C) రాత్రి మరియు పగలు (D) రాత్రి వంటి పగలు

## Section – B (విభాగం – బి)

**2. కింది విషయాన్ని చదివి, అర్థం చేసుకుని, 100 పదాలలో అడిగినట్లుగా ఒక లేఖ రాయండి.** **1X6=6**

**లేఖారచన**

మహబూబ్ నగర్ జిల్లాలోని కోస్గి గ్రామానికి చెందిన రామయ్య తమ గ్రామ సమస్యలను వివరిస్తూ నమస్తే తెలంగాణ దినపత్రిక సంపాదకులకు రాసినట్లుగా లేఖ రాయండి.

**3. కింది ప్రక్రియలలో ఒకదానికి 100 పదాలలో జవాబు రాయండి.** **1X5=5**

**(a) దినచర్య**

నీ పేరు ప్రవల్లిక మీ పాఠశాలలో వార్షిక దినోత్సవం(Annual Day) (డిసెంబర్ 02, 2023) జరిగిన రోజు రాత్రి నీ ఆలోచనలను వివరిస్తూ దినచర్య రాయండి.

**(b) వార్తారచన (అన్ని ఆధారాలను తప్పనిసరిగా ఉపయోగించాలి.)**

నీ పేరు పవన్ కుమార్. నీవు వరంగల్లు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నావు. నవంబరు, 14 సోమవారం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా, మీ పాఠశాల విద్యార్థులందరూ కలిసిఅనాథలు, పేదలకోసం దుస్తులు, దుప్పట్లు, పండ్లు వగైరా విరాళాలు

సేకరించి, మీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహాయంతో అందించారు. ఈ క్రింది ఆధారాలను ఉపయోగించుకుని "వెలుగు" దినపత్రికకు వార్తా నివేదికను తయారు చేయండి.

**ఆధారాలు :** పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి – చిరిగిన వస్త్రాలతో రోడ్లప్రక్కన బిచ్చగాళ్లు – చలికి వణకుతూన్న వృద్ధులు– అనాథలు – ఆకలితో అలమటిస్తూ దీనంగా చూస్తున్న స్త్రీలు – పిల్లలు – దుస్తులు, దుప్పట్లు, పండ్లు, స్వీట్స్ – విరాళాల సేకరణ – ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం – వ్యాపారస్థుల మొదలగు పౌరుల సహాయం, నగరవాసుల అభినందనలు.

## Section – C (విభాగం – సి)

**4. కింది సంధి ప్రశ్నలకు జవాబులు గుర్తించి రాయండి.** **4X1=4**

**సూత్రముః ద్విరుక్తంబగు హల్లు పరంబగునపుడు అచ్చికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు.**

I. ఈ సూత్రమునకు ఉదాహరణ ఇవ్వండి.

A) ఆచోట B) అచ్చోట

C) ఆచ్చోట D) అచోట

II. ద్విరుక్తం అంటే ఏమిటి?

A) ట్ట్ B) రెండుసార్లు రాయబడేది

C) రెండుసార్లు పలుకబడేది D) ఒక అక్షరం

III. వాడుగొట్టె– ఏ సంధి?

A) ఆమ్రేడిత B) పుంప్వాదేశ

C) రుగాగమ D) గసడదవాదేశ

IV. అశ్వము + పడియె — ఈ పదాలను కలిపి రాయండి.

A) అశ్వపడియె B) అశ్వబడియె

C) అశ్వముపడియె D) అశ్వమువడి

**5. కింది పద్య పాదమునకు గురులఘువులు గుర్తించి, గణవిభజన చేసి, ప్రశ్నలకు జవాబులు గుర్తించి రాయండి.**

**స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమున్ చిత్తంబునన్ సన్మనో** **4X1=4**

I. ఈ పద్యపాదమునందు యతి స్థానాక్షరములు ఏవి?

A) 1 నుండి 11 B) 1 నుండి 10

C) 1 నుండి 14 D) 1 నుండి 12

II. ఈ పాదము ఏ పద్యమునకు చెందినది?

A) ఉత్పలమాల B) చంపక మాల

C) శార్దూలం D) మత్తేభం

III. 'శార్దూలం'లో ఉండే గణాలేవి?

A) నజభజజజర B) సభరనమయవ

C) భరనభభరవ D) మసజసతతగ

IV. ప్రాస అంటే ఏమిటి?

A) పద్యపాదంలో మొదటి అక్షరం B) పద్యపాదంలో పన్నెండవ అక్షరం

C) పద్య పాదంలో పదవ అక్షరం D) పద్యపాదంలో రెండవ అక్షరం

6. **కింది సమాస ప్రశ్నలకు జవాబులు గుర్తించి రాయండి.** 4X1=4

I. 'ఉపమాన ఉపమేయాలకు అభేదం చెప్పడము.' – ఏ సమాస లక్షణం?

A) ద్వంద్వ సమాసం B) ద్విగు సమాసం

C) రూపక సమాసం D) బహువ్రీహి

II. బహువ్రీహి సమాస లక్షణం...

A) ఉభయపద అర్థ ప్రాధాన్యం B) అన్యపద అర్థ ప్రాధాన్యం

C) సంఖ్యా వాచక విశేషణం పూర్వపదంగా కలిగి ఉండడం D) పైవన్నీ సరైనవే

III. ద్వంద్వ సమాసానికి ఉదాహరణ ఏది?

A) భవసంహరణములు B) దశదిక్కులు

C) జ్ఞానజ్యోతి D) నీలవేణి

IV. 'షడ్భుజాలు' ఏ సమాసము?

A) రూపక సమాసము B) ద్వంద్వ సమాసము

C) బహువ్రీహి సమాసము D) ద్విగుసమాసము

7. **కింది వాటికి అడిగిన విధంగా అలంకారాలు గుర్తించి రాయండి.** 4X1=4

I. క్రింది వానిలో ఉపమావాచకానికి ఉదాహరణ.

A) పోలెన్ B) వలె

C) పగిది D) పైవన్నీ సరైనవే

II. అర్థాంతరన్యాసాలంకారం అనగా ...

A) సహజ స్థితిని ఎన్నోరెట్లు ఎక్కువ చేసి చెప్పడం

B) సామాన్యవిషయాన్ని విశేషవిషయం చేతకాని, విశేషవిషయాన్ని సామాన్యవిషయం చేత కాని సమర్థించడం

C) ఉపమాన ఉపమేయాలకు మనోహరమైన సాదృశ్యం చెప్పడం

D) ముందు చెప్పిన విషయాలకు అదే క్రమంలో అన్వయం చెప్పడం

III. "2023 సం. నవంబర్ లో జరిగిన వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో ఆస్ట్రేలియా మరియు ఇండియా మొదటి రెండవ స్థానాలలో నిలిచాయి" ఇందులోని అలంకారం?

A) అతిశయోక్త్యాలంకారం B) ఉపమాలంకారం

C) అర్థాంతరన్యాసాలంకారం D) క్రమాలంకారం

IV. ఉపమేయము అంటే ఏమిటి?

A) ప్రసిద్ధ వస్తువు B) ప్రస్తుత వస్తువు

C) మూడవ వస్తువు D) ఇవేవీ కాదు

8. **కింది వాక్యాలు చదవండి. వానిలోని పర్యాయపదాలు గుర్తించి రాయండి.** 2X1=2

I. సూర్యుడు ఉదయమే లోకాన్ని మేల్కొలుపుతాడు. ఆ ప్రభాతం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. ఆ ఉషఃకాలముననే విద్యార్థులు మేల్కొని చదువుకోవాలి.

A) ఉదయం, ప్రభాతం, ప్రశాంతం B) ఉదయం, ప్రభాతం, ఉషఃకాలం

C) సూర్యుడు, ఉదయం, విద్యార్థులు D) ప్రభాతం, ప్రశాంతం, ఉషఃకాలం

II. యుక్తి పదానికి పర్యాయ పదాలు

A) కంఠం, స్వరం B) చంద్రుడు, శశి

C) కపటం, దగా D) ఉపాయం, వెరవు

**9. కింది జాతీయాలకు అర్థములు గుర్తించి రాయండి. 2X1=2**

I. కైంకర్యం చేయు

A) అసూయ చెందు B) స్వాహా చేయు

C) చిగురించు D) జాలిపడు

II. ఈ క్రింది వాక్యాలలో అర్థవంతమైన జాతీయ ప్రయోగాన్ని గుర్తించండి.

A) పెద్దలు చెప్పిన మాటలు శ్రద్ధగా వినాలి.

B) గురువులు తమశిష్యులు ఉత్తమంగా ఎదగాలని కోరుకుంటారు.

C) తండ్రి రాకకోసం పిల్లలు ఎంతగానో ఎదురు చూస్తారు.

D) తోటి వారు అవహేళన చేస్తే ఎంతటి వారికైనా ఇసుమంతైనా బాధ కలుగుతుంది.

**10. కింది వాక్యాలకు సరైన సామెతలను గుర్తించి రాయండి. 2X1=2**

**I. బాగుచేయడానికి ప్రయత్నిస్తే, మరింతగా చెడిపోవడం**

A) కూసే గాడిద వచ్చి మేసే గాడిదను చెడగొట్టినట్లు

B) చంద్రునికో నూలుపోగు

C) కొండనాలుకకు మందువేస్తే ఉన్న నాలుక ఊడినట్లు

D) పచ్చి వెలక్కాయ గొంతులో పడ్డట్లు

**II. వెంటనే తొలగిపోయేది.**

A) తామరాకుపై నీటిబొట్టు B) దూరపు కొండలు నునుపు

C) చంద్రునికో నూలుపోగు D) నీళ్ళు మూటకట్టినట్లు

**11. కింది పాఠ్యాంశములకు ప్రక్రియలు గుర్తించి రాయండి. 2X1=2**

I. 'భిక్ష' పాఠము ఏ ప్రక్రియకు చెందినది?

A) కథానిక B) చారిత్రక వ్యాసం

C) కావ్యం D) సంపాదకీయ వ్యాసం

II. 'గోలకొండ పట్టణము'...

A) వచన కవిత B) భాషా వ్యాసం

C) పురాణ కవిత D) చారిత్రక వ్యాసం

**12. కింది పరిచిత గద్యాంశమును చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. 5X1=5**

గోలకొండ పట్టణములో నేరస్థులను శిక్షించు విధానము మిగుల కఠినముగా నుండెను. వారిని జైలులో బెట్టు పద్ధతియే లేకుండెను. వెంటనే విచారణ చేయుటయు, దోషియైనచో శిక్షించుటయు, నిర్దోషియైనచో విడిచి పెట్టుటయు జరుగుచుండెను. గోలకొండ పట్టణములో జనాభా వత్తిడి అధికమయ్యెను. నీటి వసతి కూడా చాలదయ్యెను. అందుచే పాదుషాలు, గొప్పవారు, కొందరు వర్తకులు హైద్రాబాదులో నివసింపసాగిరి. అయినను ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయములు, ధనాగారము, సేనాసిబ్బంది గోలకొండ పట్టణములోనే యుండుచుండెను. యుద్ధభీతి కలిగినప్పుడు రాజులు, రాణులు మొదలగువారు

గోలకొండ దుర్గములో తలదాచు కొనుచుండిరి. గోలకొండ నుండి హైద్రాబాదు రాజధానిగా ఎప్పుడు మార్చబడినదో సరిగా తెలియదు. కాని పదునారవ శతాబ్దము చివరనిది జరిగియుండవచ్చునని చరిత్రకారులూహించుచున్నారు.

**ప్రశ్నలు:**

I. గోలకొండ నుండి హైదరాబాదు రాజధానికి ఎప్పుడు మార్చబడినదని చరిత్రకారులు ఊహించుచున్నారు?

A) పదునాల్గవ శతాబ్దము B) పదిహేనవ శతాబ్దము

C) పదునారవ శతాబ్దము D) పద్దెనిమిదవ శతాబ్దము

II. గోలకొండ పట్టణములో నేరస్థులను శిక్షించే విధానం ఎలా ఉండేది?

A) మిగుల కఠినముగా B) మిగుల తేలికగా

C) మిక్కిలి సునాయాసంగా D) మిక్కిలి అల్పముగా

III. గోలకొండలో జనాభా అధికమై, నీటివసతి చాలకపోవటం వలన హైదరాబాదులో నివసింపసాగినది ఎవరు?

A) పాదుషాలు B) గొప్పవారు

C) కొందరు వర్తకులు D) పైవన్నీ సరైనవే

IV. రాజులు, రాణులు ఎప్పుడు గోలకొండ దుర్గములో తలదాచుకొనుచుండిరి?

A) నీటి వసతి కరువైనప్పుడు B) జనాభా అధికమైనప్పుడు

C) యుద్ధభీతి కలిగినప్పుడు D) కరువు, కాటకాలు సంభవించినప్పుడు

V. పై గద్యం రచయిత ఎవరు?

A) డా. సామల సదాశివ B) కృష్ణస్వామి ముదిరాజ్

C) గూడూరి సీతారాం D) ఆదిరాజు వీరభద్రరావు

(లేదా)

**క్రింది పద్యము చదివి, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించి రాయండి.**

కలనైన సత్యంబు బలుక నొల్లనివాడు
మాయ మాటల సొమ్ము దీయువాడు
కుల గర్వమున పేద కొంపలార్చెడివాడు
లంచంబులకు వెల బెంచువాడు
చెడు ప్రవర్తనలందు జెలగి తిరుగువాడు
వరుసవావికి నీళ్ళు వదులువాడు
ముచ్చటాడుచు కొంప ముంచ జూచెడివాడు
కన్నవారల గెంటుచున్నవాడు
పుడమిలో నరరూపుడై పుట్టియున్న
రాక్షసుడు గాక వేరౌన రామచంద్ర!
కృపనిధీ! ధర నాగరకుంట పౌరి!
వేణు గోపాలకృష్ణ! మద్వేల్పు శౌరి

ప్రశ్నలు :

VI. ఈ పద్యంలో ఎవరి గురించి చెప్పబడింది?

A) అబద్ధాలు ఆడేవాడి గురించి

B) కొంపలు ముంచేవాడి గురించి

C) తల్లిదండ్రులను ఇంటి నుండి గెంటేసే వారి గురించి

D) ఈ లోకంలోని మానవ రూపంలో ఉన్న రాక్షసుల గురించి

VII. ఈ పద్యంలోని మకుటం ఏది?

A) కృపనిధీ! ధర నాగరకుంట పౌరి!

B) వేణుగోపాల కృష్ణ!

C) కృపనిధీ! ధర నాగరకుంట పౌరి వేణు గోపాలకృష్ణ! మద్వేల్పు శౌరి

D) మద్వేల్పు శౌరి

VIII. 'నీళ్ళు వదలడం' – అనే జాతీయానికి అర్థం ఏమిటి?

A) పట్టుకోవడం
B) విడిచిపెట్టడం
C) వినిపించుకోకపోవడం
D) పైవన్నీ సరైనవే

IX. 'గర్వము' – కు వికృతి పదం?

A) గరువము
B) గారాబం
C) గౌరవం
D) పైవన్నీ సరైనవే

X. చెడ్డవాడు ముచ్చటాడుతూ ఏం చేస్తాడు?

A) గొడవ చేస్తాడు
B) కొంప ముంచుతాడు
C) లంచాలకు వెల పెంచుతాడు
D) మాయ మాటలు చెప్తాడు

## Section – D (విభాగం – డి)

**13. కింది ప్రశ్నలలో రెండింటికి సంగ్రహంగా జవాబు రాయండి.** 2X2=4

I. నేడు నగర జీవనం ఎందుకు సంక్లిష్టంగా మారిందో విశ్లేషించండి.

II. త్యాగి లక్షణాలెట్లా ఉంటాయి?

III. భిక్ష పాఠం ఆధారంగా వ్యాసుడు ప్రవర్తించిన తీరుపై మీ అభిప్రాయం రాయండి.

IV. 'సిరి మూటగట్టుకొని పోవంజాలిరే'? అనడంలో బలిచక్రవర్తి ఆంతర్యమేమై ఉంటుంది?

**14. కింది ప్రశ్నలలో రెండింటికి సంగ్రహంగా జవాబు రాయండి.** 2X2=4

I. పత్రికల్లోని సంపాదకీయాలకు, సాధారణ వార్తాంశాలకు మధ్యనున్న భేదాలేవి?

II. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో మీరు ఎట్లాంటి పాత్ర పోషిస్తారు?

III. మనుమరాలి మాటలు విని తాతయ్య ఎందుకు అబ్బురపడ్డాడు?

**15. కింది ప్రశ్నలలో ఒకదానికి విపులంగా జవాబు రాయండి.** 1X4=4

I. గోలకొండ పట్టణం అందచందాలు, వైభవం, విశిష్టత గూర్చి విశ్లేషించండి.

II. 'సంపాదకీయాలు సమకాలీన అంశాలను ప్రతిబింబిస్తాయి.' దీనిని సమర్థించండి.

16. **కింది ప్రశ్నలలో ఒకదానికి విపులంగా జవాబు రాయండి.** 1X4=4

I. శతక పద్యాలలోని నీతులు నిత్య జీవితంలో ఎట్లా ఉపయోగపడతాయో విశ్లేషించి రాయండి.

II. 'దానశీలము' పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

17. **కింది పద్యాలలో ఒక దానికి అన్వయ క్రమంలో ప్రతి పదార్థాలు రాయండి.** 1X6=6

I. ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ దీక్షంబూని సర్వం సహా
జన దైన్య స్థితి బోనడంచి సకలాశా పేశలానంద జీ
వన సంరంభము పెంచి, దేశజననీ ప్రాశస్త్యమున్ పెంచునో
అనిదం పూర్వ యశస్వి యాతడగునన్నా! విశ్వనాథేశ్వరా!

(లేదా)

II. ఆ కంఠంబుగనిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపఁగా
లేకున్నం గడునంగలార్చెదవు మేలే? లెస్స! శాంతుండవే!
నీ కంటెన్ మతిహీనులే కటకటా! నీవార ముష్టింపచుల్
శాకాహారులు గంద భోజులు, శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్

18. **కింది ఉపవాచక ప్రశ్నలలో రెండింటికి విపులంగా జవాబు రాయండి.** 2X4=8

I. వాలి, సుగ్రీవుల విరోధం గురించి రాయండి.

II. రామాయణాన్ని ఎందుకు చదవాలి?

III. హనుమంతుని సీతాన్వేషణ వృత్తాంతాన్ని వివరించండి.

IV. రామ, రావణ యుద్ధాన్ని వర్ణించండి.

★★★★★